# నవభూమి

## జిల్లా అనుబంధం

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


### పాత నేరస్తుల కదలికలపై

# నిఘా ఉంచాలి

- రోడ్డు ప్రమాదాలను తగ్గించడంపై దృష్టి సారించాలి
- హెల్మెట్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలి




**బాపట్ల – నవభూమి :** పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ గురువారం కర్లపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించి,క్రైమ్ రికార్డ్‌లను తనిఖీ చేశారు.స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాల గురించి ఆరాతీశారు.విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు పరిశీలించారు.పోలీస్ సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు,శాఖపరంగా ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,రికార్డులలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సక్రమంగా పొందుపరచాలన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునని,సమస్యల పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విచారణ దశలో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తు చేసి కేసుల పెండెన్సీని తగ్గించాలన్నారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలన్నారు.స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలన్నారు.వారి జీవనశ్శైలి, ఎవరైన కొత్త వ్యక్తులను కలుస్తున్నారా,ఏద్కెన నేరానికి పాల్పడడానికి అవకాశం ఉందా వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని,వారు నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 216వ జాతీయ రహదారి వెళుతున్నందున రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు హైవే అధికారులను కో–ఆర్డినేట్ చేసుకొని గతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న,రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో బ్లింకింగ్ ల్కెట్లు ఏర్పాటు చేయాలన్నారు.మరికొన్ని ప్రదేశాలలో రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రమ్ములను జిగ్ జాగ్‌లో ఏర్పాటు చెయ్యాలన్నారు.పాదచారులు హైవే దాటే ప్రదేశాలలో జీబ్రా క్రాసింగ్ ల్కెన్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు మృత్యువాత పడుతున్నారన్నారు.దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడమే,కనుక ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అర్ధమయ్యే రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చ్కెతన్యం తీసుకురావాలన్నారు.నేరాలు ఛేదించడంలో,నియంత్రించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఒక్క గ్రామంలో, కూడళ్లలో,ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి స్వతహాగా వారే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చ్కెతన్యం తీసుకురావాలన్నారు.దొంగతనాలు ఇతర ప్రాపర్టీ నేరాలను నియంత్రించడానికి గస్తీని ముమ్మరం చేయాలన్నారు.అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో,ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ అభిషేక్,బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ,కర్లపాలెం ఎస్సై రవీంద్ర ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




### వెట్టిచాకిరివ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో

# అధికారులు ముఖ్య పాత్ర పోషించాలి




నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**నెల్లూరు,ఫిబ్రవరి 6,(నవభూమి)::**వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు.ఈనెల 9న వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై అవగాహన కొరకు సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు శ్యామ్, గంటా ప్రియాంక ఆధ్వర్యంలో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన అవశ్యమన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం,ఆర్థిక స్వేచ్ఛను హరించడం కూడా వెట్టిచాకిరీ కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ జిల్లా స్థాయిలో పొంది,తదనంతరం డివిజనల్ స్థాయిలో, మండల స్థాయిలోని అధికారులకు అవగాహన కల్పించాలన్నారు.కేసులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. రెవిన్యూ,పోలీస్,లేబర్,విద్యా,వైద్య ఇతర శాఖల సమన్వయ కృషితోనే వెట్టిచాకరీ వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందన్నారు.ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి గంటా ప్రియాంక వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించే విధానాన్ని పి పి టి ద్వారా సోదాహరణంగా వివరించారు. అధికారులు నిర్వహించే తనిఖీలు ఎంతోమంది అభాగ్యుల జీవిత తలరాతలను మారుస్తుందన్నారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ప్రతినిధి షేక్ బషీర్,సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి , కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఆర్డీవోలు అనూష,పావని,వంశీకృష్ణ,డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్వో సుజాత,డిఆర్డిఏ,హౌసింగ్ పీడీలు నాగరాజు కుమారి,వేణు గోపాల్,పాల్గొన్నారు.

# 16 రకాల పూలతో దర్శనమిచ్చిన అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

### విశేష పూల అలంకరణతో దర్శనమిచ్చిన అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి



**దెందులూరు. ఫిబ్రవరి 6 నవభూమి** కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను వైభవంగా జరిగుతున్నాయి. మూడవరోజు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి గురువారం వేద పండితులు ప్రధాన అర్చకులు తిప్పాభట్ల సత్యనారాయణ శర్మ అలియాస్ సతీష్ ఆధ్వర్యంలో అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ని వివిధ రకాలైన 16 రకాల పూలతో విశేష అలంకరణ చేశారు. ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు . భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు కోలాటం భక్తుల విశేషంగా ఆకర్షించాయి. అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆవరణలో ఉన్న శ్రీ భీమ నాగ లింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు భక్తులు పెద్ద ఎత్తున స్వామివార్లను గురువారం దర్శించారు

# పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలు అందించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**నెల్లూరు,ఫిబ్రవరి 6,(నవభూమి)::** ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అంగన్వాడీలు, ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలు,కళాశాలలోని 19 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ నులి పురుగుల మాత్రలను అందించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. ఈ నెల 10 న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులందరూ ఖచ్చితంగా పాఠశాలలకు హాజరయ్యే విధంగా ముందుగానే తెలియజేయాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా, అంగన్వాడి కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో రక్తహీనత తగ్గి, ఆకలి పెరిగి, పోషకాలు మెరుగుపడి చదువులపై ఆసక్తి కలుగుతుందన్నారు. వారి శారీరిక,మానసిక పురోభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. తద్వారా మెరుగైన ఆరోగ్య సమాజాన్ని నిర్మించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమానికి అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అనే ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీవో వెంకట సుబ్బయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఐసిడిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కుటుంబం కుటుంబ వ్యవస్థ బలోపేతం-సంప్రదాయాలను

# ప్రతి ఒక్కరు గౌరవించాలి

- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**దెందులూరు ఫిబ్రవరి 5 నవభూమి** ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మరింత బలోపేతం అవ్వాలని మన పురాతన కాలం నుండి వస్తున్న సాంస్కృతి సంప్రదాయాలను మనం గౌరవిస్తూ ముందుకు వెళ్లాలని మన జీవితంలో మన కుటుంబ సభ్యులు బంధు గళం ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరి నాని బాబు. మండల పార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పుల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం దెందులూరు మండలం రామారావు గూడెం లోని పెద్ద దళిత వాడలో తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు కొత్తపల్లి.సోమలమ్మ కుమారుడు తెలుగు యువత నాయకులు కొత్తపల్లి శ్రీను రాణీ దంపతులు పెద్ద కుమార్తె రమ్యశ్రీ . నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని చిన్న కుమార్తె కొత్తపల్లి తనుజా జన్మదిన వేడుకలు పాల్గొని వారి ఆశీర్వదించారు పెద్ద కుమార్తెకు నూతన



వస్త్రాల నుంచి చిన్న కుమార్తెకు పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి సభ్యులు పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు

## వీళ్ళకు ఎవరు దిక్కులేరయ్యా....

# మీరే దిక్కు ఆదుకోండయ్యా

- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వద్ద
- రోదించిన మృతుడు దస్తగిరి కుటుంబ సభ్యులు

**అనంతపురం జనవరి 06 నవభూమి** ఈ కుటుంబానికి ఎవరు దిక్కులేరయ్య... మీరే దారి చూపండయ్యా అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వద్ద మృతుడు దస్తగిరి కుటుంబ సభ్యులు ఆదినారాయణ మ్మ కుమారులు సతీష్ ,హర్ష లను దగ్గరకు తీసుకొని రోదించారు. దస్తగిరి కొద్దిరోజులుగా నా ఆరోగ్యంతో బాధపడుతూ బుధవారం గుండెపోటుతో మృతి చెందడంతో ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గురువారం హుటాహుటిన బైరాపురం గ్రామానికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇస్తూ కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని అలాగే తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారికి హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన శంకర్ కుటుంబాన్ని పరామర్శ అదే గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో గత కొన్ని రోజులు క్రితం మృతి చెందిన శంకర్ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. మృతుడు శంకర్ సతీమణి రాధ కు ధైర్యం చెప్పి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమెకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీపరంగా ఆ కుటుంబానికి భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బైరాపురం సర్పంచ్ రవి ,టీడీపీ పట్టణ కన్వీనర్





శ్రీనివాసులు సింగల్ విండో ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ ,శంకర పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క షాపు యజమాని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**కోసిగి:ఫిబ్రవరి6 నవభూమి** ప్రతి ఒక షాపు యజమాని తమ షాపుల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై చంద్రమోహన్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్ రోడ్డు పై ఉన్నటువంటి వ్యాపారస్తులు షాపుల ముందు ఉన్న డ్రైనేజీ దాటి వ్యాపారాలు చేస్తున్నారని అదేవిధంగా మెయిన్ రోడ్డుపై ద్విచక్ర వాహనాలు ,కార్లు పలు వాహనాలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి షాపుల ముందు ఎటువంటి వాహనాలు నిలపరాదన్నారు. అలా నిలిపితే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. రాబోయే రేణుక ఎల్లమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు చేపడతామన్నారు. ప్రత్యేకించి పంచాయతీ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా మెయిన్ రోడ్లపై వ్యాపారం చేసుకుంటున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న హెచ్చరించారు. కోసిగిలో ఈ మధ్యకాలంలో ఎక్కువగా ట్రాఫిక్ పెరగటం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి రావడంతో , ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు మండల అధికారులతో కలిసి ప్రణాళిక ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వర రెడ్డి , ఏఎస్ఐ నాయక్ , పోలీస్ సిబ్బంది మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ




**దెందులూరు.ఫిబ్రవరి 6 నవభూమి** శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గంగన్నగూడెం విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలోను ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషదాయకమని పాఠశాల ప్రిన్సిపాల్ ఆశ తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఇటీవల ఏలూరులో నిర్వహించిన జోనల్, జిల్లాస్థాయి క్రీడా పోటీలలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అనేక పథకాలను సాధించడం జరిగిందని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారిని అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను మా పాఠశాల విద్యార్థులు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోయపాటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ బోయపాటి సాయిబాబు, హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### కేర్ హెూమియోపతి వైద్యులు డాక్టర్ అజయ్ బాబు



దాతలు అందించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కేర్ హెూమియోపతి వైద్యులు డాక్టర్ అజయ్ బాబు అన్నారు. గురువారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలోని సొసైటీ ఆవరణలో మండల టిడిపి అధ్యక్షులు బొప్పన సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ కేర్ వైద్య బృందం ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి హెూమియో మందులను అందించడం జరిగిందని డాక్టర్ అజయ్ బాబు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన సుమారు 200 మంది వరకు పరీక్షలు నిర్వహించుకుని, ఉచితంగా మందులను పొందడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య అశ్విని, హాస్పిటల్ మేనేజర్ సుష్మ, ఫార్మసిస్టులు అజ్మతుల్లా, చంద్ర నాగ పాల్గొన్నారు.

## జిల్లాను కోకో హబ్‌గా మార్చాలి:కలెక్టర్ మహేష్

**అమలాపురం. ఫిబ్రవరి 6.నవభూమి.** కొబ్బరి పంటలో అంతరిపంటగా కోకో పంటను సాగు చేస్తూ రైతులు అందరూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను కోకో హబ్ గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వారు మహేష్ కుమార్ సూచించారు గురువారం పి గన్నవరం మండలంలోని ముంగండ గ్రామంలో ఖండవిల్లి నాగేశ్వరరావుకు చెందిన కొబ్బరి తోట,లో కోకో. అరటి. జామ. విరియ్యాలం. తదితర అంతర పంటలను సాగు చేసే విధానాలను ఆయన పరిశీలిం చారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు. రైతులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థికాభివృద్ధి ఆర్డిటి సంస్థ లక్ష్యం

- ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో 2600 మంది ఒంటరి మహిళలకు చేయూత
- శ్రీశైలం అడవుల్లో జీవిస్తున్న మహిళలకు న్యూట్రీషియన్ ఆహారాన్ని అందిస్తున్న ఆర్డిటి
- 23 మంది మహిళలకు ఆటో డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి ఆటో వాహనాలకు రుణాలు
- సాధారణ మహిళలను అసాధారణ మహిళలుగా చేయడమే ఆర్డిటి సమస్త లక్ష్యం
- లేపాక్షి ప్రాంతంలో మహిళకు డైరీ ఫార్మ్















**అనంతపురం జనవరి 06 నవభూమి** మానవసేవే మాధవ సేవకు ప్రతిరూపంగా ఆర్డిటి సంస్థ నిలుస్తోంది. ఆర్డిటి సంస్థ పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో వివిధ అభివృద్ధి , సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్న ఏకైక సంస్థ ఆర్డిటి. మొదట అనంతపురం జిల్లాలో కరువును రూపుమాపాలనే లక్ష్యంతో 1969 సంవత్సరంలో ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటి సంస్థ ను స్థాపించి ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ పేద వర్గాలకు గృహాలు, విద్యార్థులకు విద్య, పేదలకు వైద్యం అందిస్తూ , నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసి వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది ఆర్ డి టి సంస్థ. అందులో భాగంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తరువాత ఆయన తనయుడు ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రర్ సంస్థ బాధ్యతలను తీసుకొని ఆర్ డి టి సంస్థను ఒక అనంతపురం జిల్లాకే పరిమితం కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేస్తూ పేదరికాన్ని నిర్మూలించడానికి ఆర్డిటి సంస్థ కృషి చేస్తోందని చెప్పవచ్చు. అందులో భాగంగా ఆర్డిటి సంస్థ డైరెక్టర్లు అన్నే ఫెర్రర్,మంచో ఫెర్రర్, విశాల ఫెర్రర్ లు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని 2600 మంది ఒంటరి మహిళలకు, హిజ్రాలకు ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది ఆర్ డి టి సంస్థ. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 2600 మంది మహిళలకు న్యూట్రీషియన్ ఆహారాన్ని అందిస్తోంది. ముఖ్యంగా శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో ఉన్న గిరిజన మహిళలకు బియ్యం , కంది బేడలు, రాగులు, గోధుమలు, నూనె ప్యాకెట్లను అందజేస్తోంది. శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో గిరిజనలు కూలి పనులకు వెళితే తప్ప వారి జీవనం సాగదు. 20 రోజులకు ఆర్ డి టి సంస్థ సహకారంతో వారికి నిత్యాస వస్తువులు అందజేస్తోంది. ముఖ్యంగా కరోనా సమయంలో ఆర్డిటి సంస్థ ఉచితంగా నిత్యావసర వస్తువులను అందజేసినట్లు తెలుస్తోంది. 2600 మంది మహిళల భర్తలు చిన్న వయసులోనే మరణించడంతో చాలామంది ఒంటరి మహిళలు మారడంతో ఆర్డిటి సంస్థ వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి వివిధ రకాలుగా వారి వ్యాపారాలకు సహాయ సహకారాలు ఆర్డిటి సంస్థ అందిస్తోంది. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో మడకశిర, బత్తలపల్లి, కళ్యాణ్ దుర్గం పట్టణాల్లో, గ్రామాల్లో నివసించే 300మంది మహిళలకు వారికి ఇష్టమైన రంగాలలో శిక్షణ అందించి వారి వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తూ పాల డైరీ లు , ఎనుములు, ఆవులు, కోళ్ల ఫారమ్స్, సూపర్ మార్కెట్లు, పూల వ్యాపారము చేస్తూ ఆ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి చేయూతన అందిస్తోంది ఆర్డిటి సంస్థ. అలాగే పురుషులతోపాటు సమానంగా అని రంగాల్లో ఆర్థికంగా మహిళలు స్వశక్తితో ముందుకు రావాలని వారికి ఆటో రంగంలో ఆటో డ్రైవర్లుగా మహిళలకు శిక్షణ ఇచ్చి ఆటోలు తీసుకోవడానికి 3 లక్షల రుణాన్ని సంస్థ ఇస్తోంది. 23 మంది మహిళలు ఒక్కొక్క మహిళా పదివేల రూపాయలు వారు కాంట్రిబ్యూషన్ ఇస్తే 3 లక్షల రూపాయలు ఆర్డిటి సంస్థ రుణాలను అందజేయడం వల్ల మహిళలు ఆటో డ్రైవింగ్ చేస్తూ రోజుకు 1000 రూపాయలు సంపాదించుకుని నెలకు 20000 రూపాయలు ఆదాయం వచ్చేటట్టుగా మహిళలకు మార్గం చూపారు. వారు ఆటోలలో టీచర్లను, విద్యార్థులను తీసుకెళ్తూ వ్యాపార రంగాలకు కూడా ఆటోలను ఉపయోగించుకుంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. శ్రీశైలం, ఆదోని, మడకశిర, అనంతపురం, బుక్కరాయసముద్రం, కదిరి, కనేకల్లు ప్రాంతాలకు చెందిన మహిళలు ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అలాగే హిజ్రాలకు వారికి ఎటువంటి గుర్తింపు కార్డులు లేనప్పటికీ రేషన్ కార్డు కలిగిన నలుగురు ట్రాంజెండర్స్కు గృహాలను నిర్మించారు. గుంతకల్లు పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని అక్కడ ట్రాంజెండర్స్కు గృహాలు నిర్మించడంతోపాటు వారు వ్యాపారాలు చేసుకోవడానికి సంస్థ సపోర్ట్ చేస్తోంది. ఆర్డిటి సంస్థ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు స్పందించిన వివిధ ప్రభుత్వాలు ఆర్డిటి సంస్థకు ఎన్నో అవార్డులను ఇవ్వడం జరిగింది. అలాగే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రత్యేకంగా ఆర్డిటి సంస్థ కళ్యాణ్ దుర్గం, కూడేరు ప్రాంతాల్లో మహిళా సభ్యులకు ఉమెన్ బ్యాంకింగ్ ను ఏర్పాటు చేసింది. ఇలా సాధారణ మహిళను అసాధారణ మహిళలుగా మార్చిన ఘనత ఆర్ డి టి సంస్థ కే దక్కుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## ఆకట్టుకున్న యువ బాబి ఢీడాన్స్ ఈవెంట్

### మూడవ రోజుకు చేరుకున్న శ్రీ అచ్చం

### పేరంటాలమ్మ తల్లి మహోత్సవాలు




**దెందులూరు. ఫిబ్రవరి6 నవభూమి** దెందులూరు మండలం గాలాయగూడెంలో వేంచేసి ఉన్న శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు ముడవ రోజుకు చేరుకున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. తొమ్మిది రోజులు జరిగే ఉత్సవాలలో భాగంగా ముడవరోజు ఆంధ్రప్రదేశ్ లో ప్రఖ్యాతిగాంచిన యువ బాబి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఢీ డ్యాన్స్ ప్రదర్శింపబడిన డాన్స్ ఈవెంట్ ప్రోగ్రాం సందర్శికులను ఆకట్టుకుంది. ఈ కళాకారులను ఆలయ తిరునాళ్ల ఉత్సవ కమిటీ అభినందించారు. ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భక్తులను ఆకర్షించేందుకు వివిధ రకాల వేషధారణలు, చిన్నారులకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు వివిధ రకాల విన్యాసాలను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ భక్తుల అమ్మవారిని దర్శించుకుంటున్నారు

## కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయొద్దు

### తోపుదుర్తి సర్పంచ్ చిత్రా ఓబులేసు, మాజి ఎంపీటీసీ సభ్యుడు గవ్వల మల్లి

**అనంతపురం జనవరి 06 నవభూమి** నా కొడుకు ఎలాంటివాడో మీకు తెలుసు. మీరే ఎన్నోమార్లు నాతో చెప్పారు. మామా వాడు చెడిపోతున్నాడు అని. భయం పెట్టమని నేనే చెప్పా. అట్లాంటి వాడు మద్యం మత్తులో ఏదో చేసుకుని గొడవపడితే దానికి కులాన్ని, రాజకీయాన్ని అంట కట్టడం ఎంతవరకు కరెక్ట్" అని తోపుదుర్తి సర్పంచ్ చిట్రా ఓబులేసు మండిపడ్డాడు. తన కుమారుడు చిట్రా అభి పై మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అనుచరులు దాడి చేశారంటూ బండి పరశురాం, బిల్లే నరేంద్ర పేపరు ప్రకటనలు ఇవ్వడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. గతంలో కూడా కాంగ్రెస్ ఆఫీసు వద్ద మామ వాడు చాలా అల్లరి చేస్తున్నాడని నువ్వే నాతో చెప్పావు కదా పరుశురాం..వాడికి భయం పెట్టమని నేనే నీకు చెప్పాను. మళ్లీ ఒకరోజు మామా వాడిని కొట్టాను అని చెప్పితివి మంచిదే అనుకున్నా. తాగుబోతోడు దేశాల వెంట తిరిగి మన కులానికి చెడ్డ పేరు తెస్తున్నాడు అని ఎన్నోసార్లు మనమే అనుకున్నాం. వాడు నా మాట వినలేదు మీరైనా బుద్ధి చెప్పి ఒక దారిలో పెట్టండి మీకు ఎన్నోసార్లు చెప్పా. అలాంటి వాడి విషయాన్ని అనవసరంగా రాజకీయాలు చేయొద్దండి. వాడు చెడిపోయినాడు బాగుపరిచే మార్గాలు ఉంటే చూడండి. అంతేకానీ రాజకీయంలోకి వాడిని లాగొద్దు. లేనిపోనివి చేసి సర్పంచ్ గా ఉన్న నన్ను గబ్బు పట్టించొద్దండి అని చిట్రా ఓబులేసు ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ఎంపీటీసీ సభ్యుడు గవ్వల మల్లి మాట్లాడుతూ.మా అల్లుడు అభిని అనవసరంగా రెచ్చగొట్టింది మీలాంటి గల్లీ లీడర్లే. ఒకసారి తోపుదుర్తిలోకి రండి ఏమి జరిగింది. వాడు ఏం చేశాడో అనేది విచారించుకోండి. అంతేకానీ కులాన్ని పట్టుకొని రాజకీయం చేయొద్దు. ఊరిలో మా అల్లుడు ఏమి చేశాడో మీకు ఏమి తెలుసు?. మా అల్లుడు చేసిన ఎన్నో పొరపాట్లను కడుపులో పెట్టుకున్నాం. అవన్నీ మీకు తెలుసా? అనవసరంగా చిల్లర రాజకీయాలు చేస్తారా? ఇలాంటివి మానుకోండి. ఇన్ని రోజులు వాడు మీ వద్దే తిరిగాడు కదా ఏమి బుద్ధి చెప్పారు?. మాటంటే తోపుదుర్తి రెడ్ల గురించి మాట్లాడతారా? వాళ్ల పుణ్యానే నువ్వు ఈరోజు ఆ స్థాయి నాయకుడు అయ్యావు. ఇంకోసారి తోపుదుర్తి వాళ్ళ గురించి వేరే రకంగా మాట్లాడితే బాగుండదని వారు హెచ్చరించారు.



### కోసిగిలో ఘనంగా కాలేజీ

# ఫేర్వెల్ పార్టీ వేడుకలు




**కోసిగి ఫిబ్రవరి 6 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో 2024౹ 25 విద్యా సంవత్సరంకు సంబంధించిన సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు గురువారం నాడు కళాశాలలో ఫేర్ వల్ పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎస్సై చంద్ర మోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఎస్ఐ చంద్రమోహన్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితానికి కాలేజీ జీవితం అనేది ఎంతో ముఖ్యమైనదని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు. ఎదగాలని కోరారు.కాలేజీ జీవితాన్ని చెడు మార్గాలవైపు మల్లకుండా మంచి వైపు ముందుకు సాగేవిదంగా జాగ్రత్త పడాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు రాస్తున్న పరీక్షల్లో ఏమాత్రం మార్కులు తక్కువ వచ్చిన ఆందోళన చెందక, ఆత్మహత్యల వైపు వెళ్లకుండా మనోధైర్యాముతో ముందుకు సాగాలన్నారు. చాలామంది విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే చదువులు మానేసి పొలం బాట పడుతున్నారని అలా కాకుండా సమాజంలోని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి విద్యార్థి తమ జీవితాన్ని బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలన్నారు .అనంతరం విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో అలరించాయి.ఇందులో కళాశాల అధ్యాపకులు ఉదయ్ భార్గవ్,ఈ రన్న వెంకటేషప్ప, రాణ ప్రతాప్, మద్దిలేటి,సాంబశివుడు, ఆనంతమ్మ, జ్యోతి, రంగమ్మ నాగేంద్ర, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు,

# డీలర్లకు సాంకేతిక సదస్సు

- సాంకేతిక సదస్సులో పాల్గొన్న సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు
- ఆక్వా రైతులకు,డీలర్లకు అవగాహన కల్పించిన కంపెనీ ప్రతినిధులు







**నెల్లూరు,ఫిబ్రవరి 6,(నవభూమి)::** సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో 2025 వ సంవత్సరం సాంకేతిక సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ చెక్ గ్రీట్ వీరంకిన్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గణేష్ ఆర్కేర్, సీనియర్ రిసర్చ్చర్ డాక్టర్ సూపరత్ తాయింగ్ చాయ్, డైరెక్టర్ సూపోల్ పంతుమా ఆపస్,వైస్ ప్రెసిడెంట్ ప్రకాన్ చైర హ్ కాంగ్ మాన్,అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పి శంకరన్,జనరల్ మేనేజర్లు గణేష్ మూర్తి,జయ కుమార్,ఏజిఎం రఘు మాధవ్ లు పాల్గొని.. రొయ్యల పంపకంలో ఏ సమయంలో ఏ విధంగా ఆక్వా ఫీడ్స్ అందించాలి.. రొయ్యల పెరుగుదలకు ఏ సమయంలో ఏ ఆక్వా ఫిడ్స్ వాడాలి.. రొయ్యల పెంపకంలో ముందుగా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ విధంగా పలు అంశాలపై ఆక్వా రైతులకు, డీలర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గణేష్ ఆర్కేర్ మాట్లాడుతూ రొయ్యలు పెంపకంలో ఒక ఆక్వా రైతుకి అవగాహన ఎంతో అవసరం అని.. సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సాంకేతిక సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.రొయ్యలు పెరుగుదలకు సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అందించే.. ఫీడ్స్ వాడాలని ఆక్వా రైతులకు కోరారు.ఈ కంపెనీ ఫీడ్స్ అన్ని ఆక్వా ఫీట్స్ షాపుల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్లు,కంపెనీ ప్రతినిధులు,పలు జిల్లాల నుంచి ఆక్వా రైతులు,డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# టీ పాయింట్‌ని సందర్శించి..ఆదరించాలి

### టీ పాయింట్ అధినేత సమీర్

### టీ పాయింట్ ని ప్రారంభించిన మాజీ మేయర్ భాను శ్రీ







**నెల్లూరు,ఫిబ్రవరి 6,నవభూమి::**నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రాంతంలో పద్మావతి సెంటర్ దగ్గర నూతన టీ పాయింట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ,33వ డివిజన్ ఇంచార్జ్ కరణం హజరత్ నాయుడు పాల్గొని.. టీ పాయింట్ అధినేత షేక్ సమీర్,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా టీ పాయింట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా టి పాయింట్ అధినేత షేక్ సమీర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పొదలకూరు రోడ్డు ప్రాంతంలో పద్మావతి సెంటర్ దగ్గర నూతన టీ పాయింట్ ని ప్రారంభించామన్నారు.ఈ టీ పాయింట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ టీ పాయింట్లో కస్టమర్లు రుచులు నచ్చే విధంగా అన్ని రకాల టీలు అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రజలందరూ టీ పాయింట్ ని సందర్శించి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమీర్,కలీం,జాకీర్,ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థిని ఓడించాలి మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్

**అమలాపురం ఫిబ్రవరి 6.నవభూమి** పట్టభద్రులు అంతా కూటమి అభ్యర్ధిని ఓడించాలని మాజీ ఎంపి జివి హర్షకుమార్ పిలుపు నిచ్చారు.అమలాపురంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసాడన్నారు సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యా యన్నారు. శాసనసభ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇస్తాన ని మోసం చేసాడన్నారు. రైతులను మహిళ లను నిరుద్యోగులను మైనార్టిలను ఉద్యోగస్తులను అందరిని మోసం చేసాడనన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం నుండి తన తనయుడు జి వి సుందరం ఎం ఎల్ సి గా పోటీ చేస్తున్నాడని తన ను గెలిపించవలసిందిగా కోరారు శుక్ర వారం నామినేషన్ వేస్తాడని కూటమి ప్రభుత్వానికి బుద్ది చెప్పవలసివుందని ఆయన అన్నారు.



### అనంత మిత్ర పంచాయతీ రాజ్ శాఖ సమస్యల

# ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం, ఫిబ్రవరి 6 : నవభూమి** అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని మున్సిపాలిటీ సమస్యలు అంశంపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రజలకు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ నుండి కుళ్లాయిస్వామి మాట్లాడుతూ తాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉందని, సత్యసాయి వాటర్ రెండు వారాలకు ఒకసారి వస్తున్నాయని, ఎందువల్ల అని అడిగితే జీతాలు రావట్లేదని, పైపులు పోయాయని చెప్పడం జరుగుతున్నదని, తాగునీటితో చాలా ఇబ్బంది పడుతున్నామని, ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ సత్యసాయి వాటర్ స్కీం నందు ఏవైనా సమస్యలు ఉంటే పరిశీలించి మీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.బుక్కరాయసముద్రం మండలం, ఎస్సీ కాలనీ నుండి గురుమూర్తి మాట్లాడుతూ కాలనీలో మెయిన్ రోడ్డు నుండి కాలనీకి రోడ్డు లేదని దాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే నివసిస్తున్న ఇంటికి పట్టా కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ రోడ్డుకు సంబంధించి పంచాయతీ అధికారులు వచ్చి పరిశీలించిన తరువాత ఏ నిధులలో దానిని పూర్తిచేయాలో చూసి రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని, అలాగే మీరు నివసిస్తున్న ఇల్లు గ్రామకంఠంలో ఉందా, ప్రభుత్వ భూమిలో ఉందా అధికారులు పరిశీలించి దానిని ఏ విధంగా పరిష్కరిస్తామనేది మీకు చెప్పడం జరుగుతుందన్నారు.రామగిరి మండలం చెందిన వరలక్ష్మి మాట్లాడుతూ.. మా అమ్మమ్మ గారిని ఆరోగ్యం బాగా లేనందువలన సూపర్ హాస్పిటల్లో జాయిన్ చేశామని, ఆసుపత్రిలో ఎటువంటి సదుపాయాలు లేవని, వీల్ చైర్ లో తీసుకెళ్లాలంటే 200 నుండి 300 వరకు అడుగుతున్నారని, యూరిన్ పైప్ వేయాలంటే 500 అడుగుతున్నారని, సెలైన్ బాటిల్ పూర్తి అయినా కూడా నర్సులు స్పందించడం లేదని, బిడ్డపై దుప్పట్లు మార్చడం లేదని, బాత్రూంలో శుభ్రంగా లేవని, ఏదైనా అడిగితే వారు ఇది ప్రైవేట్రు కాదని, అన్ని ఉచితంగా చేస్తున్నామని చెబుతున్నారని, ఇరిటేషన్ తో గట్టిగా అరుస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మీరు ఉన్నటువంటి ఆసుపత్రిలో సీసీ కెమెరాలు పరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటామని, ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులకు సూచించడం జరుగుతుందని, అలాగే ఎక్కడ ప్రజలకు అసౌకర్యం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ శాఖకు సంబంధించి చుక్కల భూమి నుండి తమ భూమిలను తొలగించాలని, అలాగే ప్రభుత్వం నుండి పంపిణీ చేస్తున్న బియ్యం తూకం సరిగా రావడం లేదని, 10 కేజీలకు గాను 8.50 కేజీ వస్తున్నదని, భూ ఆక్రమణ, ఇంటి పట్టాకు సంబంధించి తదితర సమస్యలను ప్రజల నుండి తెలియజేయడం జరిగింది. వీటన్నింటినీ పరిశీలించి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఒక వారం విడిచి మరొక వారం గురువారం (ఆల్టర్నేట్ వీక్) ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో ఆర్.రామచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### నేటి నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి

# తిరుకళ్యాణ మహోత్సవాలు

◆ కళ్యాణ మహోత్సవాల సందర్భంగా శ్రీ సాయి లీలామృతం నాటక ప్రదర్శన

**మైలవరం నవభూమి** ద్వారకా తిరుమల దేవస్థానం దత్తత దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్,స్థానిక జమిందార్ ఎస్.వి.సుధాకర రావు గురువారం విలేఖరులకు వెల్లడించారు. స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం నుండి ఈనెల 14 వరకు జరుగనున్నట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం పది గంటలకు శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుడిని,అమ్మవారిని పెండ్లి కుమార్తెను చేయనున్నారు. ఎనిమిదో తేదీన అంకురార్పణ, ధ్వజారోహణ, రాత్రి ఎనిమిది గంటలకు హనుమంత వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.తొమ్మిదో తేదీ ఆదివారం రాత్రి ఎనిమిది గంటలకు గజ వాహనము,పదవ తేదీ సోమవారం రాత్రి ఎనిమిది గంటలకు శేష వాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరుగుతుందని ఆయన వెల్లడించారు.11వ తేదీ రాత్రి 8 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం,అనంతరం గరుడ వాహనంపై గ్రామోత్సవం జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.పడిండో తేదీ రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారి రథోత్సవం జరగనున్నట్లు సుధాకర రావు తెలిపారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం ఆరు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఎనిమిదో తేదీ సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ అనంతరం భగవద్గీత పారాయణ,తొమ్మిదవ తేదీ సామూహిక లలితా సహస్రనామ పారాయణ అనంతరం శ్రీ వెంకటేశ్వర గానామృతం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్వీ.ఎస్.తెలిపారు.పదో తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా లో గల యాభై కి పైగా భజన సమాజాల వారిచే వెయ్యి మందితో ప్రముఖ వాగ్గేయకారుల కీర్తనలతో సహస్ర గళార్చన,సంకిర్త కార్యక్రమాలు జరగనున్నాయని,పదకొండో తేదీ సాయంత్రం ఐదున్నర గంటలకు సాయి శ్రీనివాస సంకీర్తన సమాజం వారిచే అన్నమాచార్య సంకీర్తన, సాయంత్రం ఏడు గంటలకు బాలభారతి నాట్యమండలి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన,12వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు శ్రీ సాయి శ్రీనివాస నాట్యమండలి మైలవరం వారికి శ్రీ షిరిడి సాయి లీలామృతం నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు సుధాకర రావు తెలిపారు. భక్తులందరూ పై కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కావలసినదిగా సుధాకర రావు కోరారు.



## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ మద్దతుగా కూటమి నేతలు



**ఉప్పలగుప్తం(నవభూమి)** ఉమ్మడి పచ్చిమ-తూర్పుగోదావరిజిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ గారిని 27-2-2025న జరగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జడ్.పి.హెచ్ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయరాలు లంక రాణి మరియు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులను కోరుతున్న మండల అధ్యక్షులు అరిగెల నానాజీ గారు.టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు.జనసేన నాయకులు సలాది నాగరాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను అమలు చేయని అధికారులు




**అమలాపురం ఫిబ్రవరి 6. నవభూమి** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమల లోకి వచ్చినా అధికారులకు మాత్రం చీమకుట్టినట్టుక్షుడా లేదు. గ్రామ పంచాయితీల లో నెలకొల్పిన ఫ్లెక్షిలు తొలగించలేదు. విగ్రహాలకు కూడా ముసుగులు వేయడం గాని ఎక్కడా పట్టించికొనకపోవడం గమనార్హం. చట్టాన్ని అమలుచేయని అధికార యంత్రాంగం సామాన్యులకు ఏ విధంగా ఉపయోగ పడతారనే విమర్షలు తలెత్తు తున్నాయి.అన్నిగ్రామాలలో ఉప ముఖ్యమంత్రి ఫ్లెక్షిలు చెక్కుచెదరక పోవడం వాటిని అలానే వుంచడం పట్ల పలవురు విమర్షిస్తున్నారు.

## భక్తి శ్రద్దలతో పసర మోదమ్మ తీర్థం

**మాడుగుల ఫిబ్రవరి 6 నవభూమి** మాడుగుల :మండలం లో సాగరం పంచాయతీ దొర్ల సురవరం గ్రామంలో వేపచెట్టు కింద వెలసియున్న శ్రీ పసర మోదమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరిపారు.ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.యువ నాయకులు మువ్వల రమణ బాబు పర్యవేక్షణ లో ప్రజల సహాయ సహకారాలతో నిర్వహించిన ఈ తీర్థ మహోత్సవంలో భాగంగా తెల్లవారు జాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నాం భారీ అన్న సమారాధన నిర్వహించారు.సాయంత్రం ఆలయ ప్రాంగణం లో ఎడ్ల పందాలు నిర్వహించి పోటిల్లో గెలుపొందిన విజేతలకు పెద్దల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే రాత్రి మహిళలతో కోలాటాలు ప్రదర్శన నిర్వహించారు.దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది



### సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

# ఘనంగా నిర్వహిద్దాం

- పుట్టపర్తినీ అత్యంత సుందరీకరణ పట్టణంగా తీర్చిదిద్దుతాం
- బాబా నడయాడిన చిత్రావతి పవిత్ర పుణ్య నదిగా గుర్తిద్దాం
- 10 లక్షల మంది భక్తులు కు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండాలి





**అనంతపురం జనవరి 06 నవభూమి** పుట్టపర్తి సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిద్దామని అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వ అధికారులు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రాంగానికి సూచించారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ లో కలెక్టర్ చేతన్ అధ్యక్షతన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలపై గురువారం జిల్లా ఎస్పీ రత్నా, ట్రస్ట్ సభ్యులు రొామర్ ,చలం , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా ప్రభుత్వ అధికారులతో కలసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలు ఈ ఏడాది నవంబర్ మాసంలో ప్రారంభమవుతాయని గుర్తు చేశారు. ఆ వేడుకలకు సుమారు 135 దేశాల నుంచి బాబా భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు బాబా వందో జయంతోత్సవాలకు సుమారు పది లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని ట్రస్ట్ సభ్యులు రోమర్ ,చలపతి ఈ సమావేశంలో ఎమ్మెల్యే ,కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సత్య సాయి బాబాకు 135 దేశాల్లో భక్తులు ఉన్నారని వారితో పాటు వివిధ దేశాలకు చెందిన మంత్రులు గవర్నర్లు ఈ వేడుకలకు వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రపతి తో పాటు ప్రధాని , ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు ,గవర్నర్లు, మాజీ ముఖ్యమంత్రులు , ప్రధాన న్యాయమూర్తులు మాజీ న్యాయమూర్తులు వంటి ప్రముఖులు కూడా వస్తారని వారికి కావలసిన ఏర్పాట్లు భద్రత వసతులు వంటి వాటిపై ప్రభుత్వ అధికారులు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని తగిన ఏర్పాట్లు సమకూర్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా సత్యసాయిబాబా నడయాడిన చిత్రావతి పరివాహ ప్రాంతాన్ని పుణ్య నదిగా భావించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తగిన నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. బాబా 100 వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గురించి ఈ ఉత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కోరినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు వెల్లడించారు. ఈ విషయంపై తనతోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. బాబా వేడుకలకు ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలు అందే విధంగా ప్రత్యేకంగా ముఖ్యమంత్రి దృష్టికి మరోసారి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి పట్టణంలో రోడ్లు అందంగా సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.10 లక్షల మంది భక్తులకు సరిపడే మరుగుదొడ్లు ,పారిశుధ్యం, త్రాగునీరు ,మెడికల్ క్యాంపులు, ఆర్టీసీ ద్వారా అదనపు బస్సులు, రైల్వే ద్వారా ప్రత్యేక రైళ్లు సౌకర్యం భక్తులకు భోజన సౌకర్యం, వైద్య శిబిరాలు వాటిపై ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకునే విధంగా చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. అంతేకాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పోలీస్ యంత్రాగం తీసుకోవాలన్నారు. ఈ వేడుకలకు ప్రముఖులు వచ్చే అవకాశం ఉండడంతో ప్రత్యేక హెలిపాడ్లు ఏర్పాటు చేయాలని కోరారు అంతేకాకుండా పుట్టపర్తికి వచ్చే రహదారులను అందంగా తీర్చిదిద్దాలని అందుకు అవసరమయ్యే నిధులు ఎంత అవసరమో ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. బాబా 100 వ జయంతోత్సవాలపై సంబంధిత అధికారులు తగిన నివేదికలు తయారుచేసి ప్రతిపాదనలు పంపాలని జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే ప్రతినెలా అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వేడుకల సందర్భంగా పనుల ప్రగతిపై ప్రత్యేక అధికారులను నియమించే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ డిపిఓ , వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ రెవిన్యూ అటవీ ఎక్సైజ్ అగ్నిమాపక ,మున్సిపల్ ,డిపి ఆర్వో ,ఇతర శాఖల అధికారులు ,పుట్టపర్తి నియోజకవర్గ ఆర్డీఓ సువర్ణ ,రెవిన్యూ , డి.ఎస్.పి విజయకుమార్ , ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి , అధికారులు మున్సిపల్ ,పుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యోగి మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్
- దళితులపై రాజకీయ ప్రేరేపిత వివక్షతను ఆపాలి
- బీకేంఎంయూ జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్



**బాపట్ల - నవభూమి :** రాజకీయ ప్రేరేపిత వివక్షతకు గురై ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దళితులపై వివక్షత చూపుతూ అనేక దాడులు మరణాలకు దారి తీసిన పరిస్థితులు చోటుచేసుకుంటున్నామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్య విలువల పట్ల ఏమాత్రం గౌరవం లేని పాలకుల అధికారుల నిర్లక్ష్యానికి పలు సంఘటనలు జరగటం ఆందోళన కలిగిస్తున్నాయని దళిత హక్కుల పోరాట సమితి నేతలు మండిపడ్డారు. దళిత హక్కుల పోరాట సమితి అనుబంధ సంస్థ బికెఎంయు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్లీ భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర స్థాయిలో దళిత హక్కుల హననానికి కారణమైన అధికార యంత్రాంగంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదు చేసి ఉద్యమం చేస్తామని సంఘటనలు జరిగినప్పుడు పాలన వ్యవస్థపై న్యాయస్థానాలపై నమ్మకం సన్నగిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేనికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల అయినా దళితులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేవని ఇలాంటి సంఘటనలు ద్వారా నిరూపితమవుతున్నాయని పాలకులు దళితుల పట్ల చిత్తశుద్ధి లేకుండా అధికారుల వైఖరి వివక్షతకు గురై ఆవేదనతో మృతి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నగరం మండలం నగరం మండలం సజ్జవారిపాలెం గ్రామానికి క్షేత్ర సహాయకుడిగా పనిచేస్తున్న దళిత ఉద్యోగి వెంకటేశ్వరరావు మరణం దారుణమని మరణించిన వ్యక్తి భార్య స్వయం సహాయక సంఘాల గ్రామ వివోఏ గా పనిచేస్తుంటే కేవలం రాజకీయ కులతత్వ పోకడలతో నాయకులు అధికారులతో కుమ్మక్కయి ఉద్యోగం నుండి తొలగించి ఆ కుటుంబాన్ని వీధిన పడేశారన్నారు. వెంటనే మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు పి వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సంఘటనపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి దళితుడు మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పాఠశాలను విలీనం చేయొద్దు

◆ ఒంటికాలిపై విద్యార్థుల నిరసన

**ఆత్మకూరు ఫిబ్రవరి 6 నవభూమి** 47 గా విద్యార్థులకు సేవలు అందిస్తున్న తమ స్కూలును వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ ఒంటి కాలపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.. వారికి మద్దతుగా ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు.లోకేష్ మామయ్య తమ స్కూలు మార్చవద్దంటూ విజ్ఞప్తి చేసిన చిన్నారులు.ఆత్మకూరు పట్టణం 17వ వార్డు పరిధిలోని టేక్కే ఉర్దూ స్కూల్ స్థాపించి 40 ఏళ్లు గడిచిందని ఇటీవల తమ స్కూల్ ను ఇతర పాఠశాలలకు విలీనం చేసేందుకు సిద్ధం చేయడంపై నిరసిస్తూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు నేడు పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు.. చుట్టుపక్కల పేదలైన ముస్లిం కుటుంబాలు ఉండే ప్రాంతంలో 40 ఏళ్ల క్రితం ఇక్కడ ఏర్పాటుచేసిన ఈ ఉర్దూ పాఠశాలలో తమ పిల్లలు పాఠాలు చదువుకున్నారని అందరికీ ఎంతో ఉపయోగంగా ఉన్న ఈ పాఠశాలను మరో ప్రాంతానికి మార్చేందుకు ప్రభుత్వ అధికారులు సిద్ధం చేయడంతో తమ ఆవేదన వ్యక్తపరుస్తూ ఈ పాఠశాలను ఇక్కడే కొనసాగించాలని వారు కోరుతున్నారు..



ఈ విషయమై తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఈ ప్రాంతంలోనే పాఠశాలను కొనసాగించాలని పిల్లల తల్లిదండ్రులు తెలపగా తమకు ఎంతో ఉపయోగంగా ఉన్న ఈ స్కూల్ ను ఇక్కడే ఉంచాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్నంగా ఒంటి కాలిపై నిల్చోని లోకేష్ మామయ్య తమ స్కూలు మార్చవద్దంటూ తమ ఆవేదన వెళ్ళబుచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బెదిరింపులతో గెలుపు గెలుపే కాదు

◆ విలువలు గురించి తెలుసుకుని మాట్లాడాలి

◆ విమర్శలు చేసేముందు ఒకసారి ఆలోచించాలి

◆ దౌర్జన్యం చేస్తే భయపడి పారిపోయే వాడిని కాదు

◆ కాలేజీ నుంచే రాజకీయాలు చేస్తున్నాను



**నెల్లూరు,ఫిబ్రవరి 6,(నవభూమి)::**ఇటీవల ఎన్ఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన డిప్యూటి మేయర్ ఎన్నికలో బెదిరించి, ప్రలోభపెట్టి గెలవడం గెలుపే కాదని, దమ్ముంటే ప్రజాక్షేత్రంలో గెలవాలని 37వ డివిజన్ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాసయాదవ్ అన్నారు. గురువారం నగరంలోని డైకస్‌రోడ్డులోని వైస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పలువురు కార్పొరేటర్లు,పార్టీ నాయకులతో కలసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అవగాహన లేకుండా మాట్లాడిన డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ మా నాయకుడు కాకాణిగోవర్ధన్‌రెడ్డి కి నాలెడ్జ్ లేదని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను గురించి తెలుసుకుని మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. డిప్యూటి మేయర్ ఎన్నిక సమయంలో వైఎస్సార్‌సీపీ విప్ జారీ చేయడం జరిగిందని ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా ఓటేశారో వారందరికి అనర్హత వేటు తప్పదన్నారు. ఈవిషయంతో భయపడి అర్ధరాత్రి సమయంలో జాయింట్ కలెక్టర్‌ను కలసి తామంతా పార్టీకి రాజీనామా చేస్తున్నామని ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. డిప్యూటి మేయర్ ఎన్నికలో టీడీపీ బీఫారం ఇచ్చే సాహసం కూడా చేయలేకపోయిందని.. చివరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా డిప్యూటి మేయర్‌ను ప్రకటించుకున్నారని ఇంతకంటే దౌర్భాగ్యం మరోకొటి ఉంటుందా అని ఎద్దేవా చేశారు. డిప్యూటి మేయర్ ఎన్నిక సమయంలో విలువలు లేకుండా వ్యవహరించిన నీవు విలువలు గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్న విషయం రూప్ కుమార్ యాదవ్ తెలుసుకోవాలని సూచించారు. విలువలు పాటించాలని మీనాయకుడు మంత్రి లోకేష్ ఓవైపు చెబుతుంటే మీరెందుకు విలువలు పాటించరని సూటిగా ప్రశ్నిస్తున్నానన్నారు. కౌన్సిల్ సమావేశ మందిరంలో రూప్‌కుమార్‌యాదవ్ న్నాపై చేసిన దౌర్జన్యానికి భయపడి పారిపోతానని అనుకుంటున్నావేమో అలాంటి వాడిని కాదని, కాలేజీలో నుంచే రాజకీయాలు చేసిన వాడిని నీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని బొబ్బల స్పష్టం చేశారు. తాము అనుకుంటే వైఎస్సార్‌సీపీలో ఉన్న కార్పొరేటర్లందరూ టీడీపీలోకి వచ్చేస్తారని దీంతో అక్కడ ఎవ్వరూ మిగలరని ప్రగల్భాలు పలుకుతున్నారని వారందిరికి ఒకే సమాధానం చెబుతున్నా అంటూ.. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీలో ఉన్న కార్పొరేటర్లందరూ పార్టీ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఉన్నవారేనని వీరిలో ఏ ఒక్కరూ పార్టీ మారేప్రసక్తే లేదన్న విషయం గుర్తుంచుకోవలన్నారు. మాట్లాడేమందు ఎవరిది ఏస్థాయి అనేది ఆలోచించుకుని మాట్లాడాలని.. మా నాయకులు కాకాణిగోవర్ధన్‌రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిలను విమర్శించే స్థాయి నీకుందా రూప్‌కుమార్‌యాదవ్ అని ప్రశ్నించారు. ప్రసన్నకుమార్‌రెడ్డి నిజాయితీగా తన పదవికి, పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరి తిరిగి ప్రజాక్షేత్రంలో గెలిచారన్నారు. అలాగే ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిజాయితీగా గెలవడం జరిగిందే కాని మీలాగా ఈవీఎంల ద్వారా గెలవలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోండని హితవు పలికారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సత్తార్, మాజీ కార్పొరేటర్ మదన్‌మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధికారప్రతినిధి రావుశ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్), ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు జాకీర్, శ్యాంసింగ్, ముజాఫర్, మల్లిఖార్జునరెడ్డి పాల్గొన్నారు.

# ఈ-క్రాప్ నమోదు వేగవంతం

**అనకాపల్లి-నవభూమి** రైతులు పంట నష్టపరిహారం పొందాలన్నా, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకోవాలన్నా కీలకమైన ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు వేగవంతం చేశారు. రబీ పంటలకు సంబంధించి వ్యవసాయ శాఖ సిబ్బంది, వీఆర్ఓలు గ్రామాల్లో పర్యటిస్తూ భూమి విస్తీర్ణం, ప్రస్తుతం సాగులో వున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.గత వైసీపీ పాలకులు రైతులకు అందాల్సిన సేవలు, రాయితీల చెల్లింపుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ఈ-క్రాప్ నమోదు, ఈ-కేవైసీ వంటివి పూర్తిస్థాయిలో చేయకపోవడంతో రైతులు నష్టపోయారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం నుంచి అన్ని రకాల సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకు వెళుతున్నది. ఇందులో భాగంగా జిల్లాలో రబీ పంటల వివరాలను నమోదు చేయిస్తున్నది. వ్యవసాయ శాఖ సిబ్బంది, వీఆర్ఓలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతుల భూమి విస్తీర్ణం, ప్రస్తుతం సాగులోవున్న పంటల వివరాలను ఫొటోలతోసహా ఈ-క్రాప్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. రైతులు తరువాత రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి బయోమెట్రిక్ ఆథంటికేషన్ (ఈ-కేవైసీ) చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యల కారణంగా కొన్నిచోట్ల ఈ-క్రాప్ నమోదు నెమ్మదిగా సాగుతున్నది.ఇదిలావుండగా కౌలు రైతుల వివరాలను కూడా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. కైలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోయినా.. పొలంలో పంటలను సాగు చేస్తుంటే ఆయా కౌలుదారుని పేరుతోనే వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ-క్రాప్ నమోదు ఈ నెల 25వ తేదీ వరకు గడువు వుంది. జిల్లాలో రబీ సీజన్‌లో 41 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అవుతున్నట్టు వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ప్రధానంగా పెసర పంట 12 వేల ఎకరాల్లో, మినుము 8 వేల ఎకరాల్లో, నువ్వు రెండు వేల ఎకరాల్లో, వరి 1,500 ఎకరాల్లో సాగులో ఉండగా మిగిలిన పంటలు ఆరు వేల ఎకరాల్లో వున్నాయి. వ్యవసాయ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 35,943 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తయ్యింది.

## సమాచార హక్కు చట్టంపై వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు



**మాడుగుల ఫిబ్రవరి 6 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో మండల వ్యవసాయ కార్యాలయం లో గురువారం సమాచార హక్కు చట్టం పై వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవ రావు సమాచార హక్కు చట్టం పై వ్యవసాయ సిబ్బందికి వివరించారు.ఈ చట్టం ద్వారా ప్రభుత్వ సంబందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి పౌరుడు తెలుసుకోవచ్చని చెప్పారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు , ఎస్సీ ఎస్టీ లు ఈ సమాచారాన్ని ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు బాధితులకు అత్యవసర వైద్యం



**నవభూమి.మైలవరం** గుండెపోటు బాధితులకు సిహెచ్సిలో అత్యవసర వైద్యం అందజేయనున్నట్లు స్థానిక సిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ వి జయ ప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక సిహెచ్సి లో గుండె వ్యాధికి సంబంధించి గురువారం కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు అనేది ఎవరికైనా ఎప్పుడైనా రావచ్చని దానిని గుర్తించి చికిత్స అందించే లోపే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇది గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రాణాలు కోల్పోతున్న వారిని కాపాడాలని ఉద్దేశంతో డిస్టిక్ ఏరియా, సిహెచ్సీలలో తేనెక్టప్లేస్ అనే ఇంజక్షన్ ను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఎడమ చాతి నొప్పి, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహకోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే గుండె నొప్పి కావచ్చు అని, గుండెపోటు నిర్ధారణ అయితే రూ 45 వేల రూపాయల విలువ గల ఇంజక్షన్ ఉచితంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. దీనివలన గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయే వారిని కాపాడవచ్చు అన్నారు. మైలవరం ప్రభుత్వాసుపత్రిలో ఉన్నఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

**మైలవరం,ఫిబ్రవరి 6:నవభూమి** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఏ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు, ముళ్ళపాటి అవినాష్, ముళ్లపాటి దుర్గారావు, లలిత కుమారి లు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో మైలవరం గ్రామ శివారు నందనవనం టౌన్షిప్ వద్ద గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆళ్ల వెంకటేశ్వరరావు మృతి చెందగా మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే. సుధాకర్ తెలిపారు.

## నేడు కేజేపురం సంతోషిమాత తీర్థ మహోత్సవం



**మాడుగుల ఫిబ్రవరి 6 నవభూమి :** మండలం లోని కేజే పురం జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ సంతోషి మాత తీర్థ మహోత్సవాన్ని నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ళ అమ్మతల్లి నాయుడు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ తీర్థ మహోత్సవానికి నియోజక వర్గం ఎమ్మెల్యే పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.

## బాపట్లలో రెస్టారెంట్ల తనిఖీ



**బాపట్ల - నవభూమి :** జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణంలో పలు రెస్టారెంట్లను ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో మూడు జిల్లాల ఆహార నియంత్రణ అధికారి ప్రభాకర్ జిల్లా ఆహార భద్రత అధికారి కే.దేవరాజు బాపట్ల పట్టణ మునిసిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ సంబంధిత సిబ్బందితో పట్టణంలోని పలు రెస్టారెంట్‌లో తనిఖీలు చేపట్టారు. మూడు జిల్లాల అధికారి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతినెల ఇలాంటి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

## ఆత్మకూరుకు ఐదుగురు మంత్రులు రాక :9న ఖరారైన మంత్రుల పర్యటన




**ఆత్మకూరు ఫిబ్రవరి 6 నవభూమి** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 9న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నా యని జిల్లా అధికారులు తెలిపారు. ఆమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఆ మేరకు మంత్రుల పర్యటన ఖరారైంది. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనములశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈనెల 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. 9వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో శ్రీ సీతారాములు స్వామివారి ఆలయానికి భూమిపూజ, ఉదయం 10.30 గంటలకు పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి శంకుస్థాపన, 11 గంటలకు ఆర్అండ్‌బి అతిథిగృహం ప్రారంభోత్సవం, 11.30 గంటలకు నూతన బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రులు, ఎంపీ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు బిసి ఆర్ఎస్ బాలికల పాఠశాలలో పాత్రికేయుల సమావేశం అనంతరం పాఠశాలల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. ఈ కార్యక్రమాలకు ఆయాశాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు తెలిపారు.

## యాచకులకు దుప్పట్ల పంపిణీ



**బాపట్ల - నవభూమి :** భావపురి సీనియర్ సిటిజన్స్ వారి ఆధ్వర్యంలో యాచకులకు చిల్ రోడ్‌లో సాయిబాబా గుడి, వెంకటేశ్వర స్వామి గుడి, భవనారాయణస్వామి, శివాలయము పలు దేవాలయములలో యాచకులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. గత 15 సంవత్సరములుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె.శ్రీహరి, బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు గండూరి వీరబ్రహ్మం, సెక్రటరీ కృష్ణారావు, ట్రెజరర్ బి.వెంకటేశ్వర్లు, కోటి సుబ్బారావు, కె.కాళిదాసు, శ్రీనివాసు, ఎంఎల్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోదమ్మకు 10 వేల రూపాయలను విరాళంగా అందజేసిన నూతిగట్టు నాగశంకర్ దంపతులు



**మాడుగుల ఫిబ్రవరి 6 నవభూమి** : మండలంలోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి మాడుగుల గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారి అభివృద్ధి కొరకు పది వేల రూపాయలను గురువారం విరాళంగా అందజేశారు. మాడుగుల గ్రామానికి చెందిన ప్రముఖ పసుపు వ్యాపారవేత్త నూతిగట్టు నాగ శంకర్ రామలక్ష్మి దంపతులు ఆయన తండ్రి నూతిగట్టు సర్వేశ్వర రావు జ్ఞాపకార్థం పది వేల రూపాయలను అమ్మవారి అభివృద్ధి కొరకు ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , మాడుగుల మాజీ ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాస రావు , పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల - నవభూమి :** ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో గురువారం బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల పట్టణంలో, మండలంలోని నందిరాజుతోట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానంద రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, బాపట్ల మండలం అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, నందిరాజుతోట గ్రామ పార్టీ అధ్యక్షులు కందుల బాల కోటేశ్వరరావు, మారీదు వెంకటేశ్వర్లు, సబ్బినేని కిషోర్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు పాల్గొన్నారు.



## అనురాధారెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల - నవభూమి :** ఎట్రావారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు సుబ్బారెడ్డి నాగలక్ష్మి కుమార్తె అనురాధా రెడ్డి నేపాల్ ఇట్‌హర్‌లో జరిగిన సెకెండ్ ఏషియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 ఇండియా టీం నేపాల్ టీం మీద గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న సందర్భంగా కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనురాధ రెడ్డిని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అభినందించారు. బాపట్ల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన



**ఆత్మకూరు ఫిబ్రవరి 6 నవభూమి** వాహన చోదకులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని సీఐ డ్రైవర్ లకు సూచించారు. సీఐ వేమారెడ్డి, ఎస్సై రాజేష్ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కొండ కూడలి వద్ద ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి రోడ్డు భద్రత పై పలు సూచనలు, సలహాలు చేశారు. రాత్రి సమయం లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించారు. ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు రహదారి పై తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. రహదారి పై ట్రాక్టర్లు అతివేగంగా నడిపరాదనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ అయిన:మంత్రి గొట్టిపాటి

**అమరావతి, ఫిబ్రవరి 6 (నవభూమి)** మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు గ్రానైట్ వ్యాపారానికి సంబంధించి పలు సమస్యలను మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకొచ్చిన ప్రతినిధులు-కూలీల కొరత, తగ్గిన ఎగుమతులు, గిట్టుబాటు ధర లేకపోడం వంటి పలు అంశాలపై చర్చ-అందరికీ ఉపయుక్తంగా మరింత పారదర్శకంగా పారిశ్రామిక విధానం అమలు చేయాలని మంత్రిని కోరిన పలువురు వ్యాపారులు-గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి విద్యుత్ తో పాటు వివిధ రకాల పారిశ్రామిక రాయితీలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్.



# మైనారిటీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ముస్లిం మైనారిటీ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సభలో మంత్రి గొట్టిపాటి





**అమరావతి, ఫిబ్రవరి 6 నవభూమి** ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ను మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ తో కలిసి మంత్రి గొట్టిపాటి గురువారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లిం, మైనారిటీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వ ద్వంద విధానాలతో మైనారిటీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఎటువంటి సమస్యను అయినా పరిష్కరించడానికి ఎల్ల వేళలా తాను సిద్ధంగా ఉంటానని అసోసియేషన్ ఉద్యోగులకు మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కారుణ్య నియామకాలతో పాటు వివిధ రకాల సమస్యలను కొందరు అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి... వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి గొట్టిపాటితో పాటు మరో మంత్రి ఫరూక్ ను ఎలక్ట్రిసిటీ ముస్లిం అండ్ మైనారిటీస్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# రంగురాళ్ల తవ్వకాలకు పావులు

**నర్సీపట్నం, - నవభూమి :** గొలుగొండ మండల కరక అటవీ ప్రాంతంలో రంగురాళ్ల తవ్వకాలకు బడాబాబులు పావులు కదుపుతున్నారు. ఎప్పుడో పదిహేను, ఇరవై ఏళ్ల క్రితం చేసుకున్న దరఖాస్తులు ఇప్పటికీ మైనింగ్ శాఖ వద్ద సజీవంగానే ఉన్నాయి. ఆ దరఖాస్తుదారుల్లో కొంతమంది ఇప్పుడు రంగు రాళ్ల తవ్వకాలకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. వాస్తవంగా రంగురాళ్ల తవ్వకాలకు అనుమతులు కోసం మైనింగ్ శాఖకు అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి రెవెన్యూ, అటవీశాఖ ఉన్నతాధికారులకు పంపుతారు. ఈ మూడు శాఖలు సంయుక్తంగా సర్వే చేసిన తర్వాత నిబంధనలకు లోబడి అనుమతులు ఇస్తారు. లేకపోతే దరఖాస్తులను తిరస్కరిస్తారు. అయితే రంగురాళ్ల తవ్వకాల కోసం పదేళ్ల క్రితం చేసుకున్న దరఖాస్తులు మైనింగ్ శాఖ వద్ద ఇప్పటికీ లైవ్‌లో వుండడం పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ నేపథ్యంలో గత నెల 31వ తేదీ సాయంత్రం మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ సత్యమూర్తి.. నలుగురు సిబ్బందిని, ఇద్దరు రంగురాళ్ల వ్యాపారులను వెంటపెట్టుకొని కరక కొండ ఎక్కిన విషయం తెలిసిందే. అమరావతిలో మైనింగ్ శాఖ ఓఎస్‌డీ ఆదేశాలతోనే రాయల్టీ ఇన్‌స్పెక్టర్‌ని, సిబ్బందిని సర్వేకి పంపామని మైనింగ్ ఏడీ చెప్పడం గమనార్హం. అమరావతి స్థాయిలో పావులు కదుపుతున్నారంటే రంగురాళ్ల తవ్వకాలకు పెద్ద స్థాయిలోనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం.

# వైసిపి అప్పులు ప్రభుత్వంపై భారం

- ప్రజా సంక్షేమం అభివృద్ధికి కృషి
- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం
- సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**పర్చూరు, ఫిబ్రవరి 6 నవభూమి** వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కుప్ప కూటమి ప్రభుత్వానికి పెను భారంగా మారిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యలపై స్పందించిన ఆయన అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నిర్లక్ష్య పాలన ప్రజలకు శాపంగా మారిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో వైసిపి అధికారం చేజిక్కించుకొని ప్రజలను బురిడీ కొట్టించారని మండిపడ్డారు. విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలపై భారాలు మోపిందన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఆరు నెలల కాలంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి సంక్షేమ రాజ్యానికి బాటలు వేసిందన్నారు. ఆరు నెలల్లో ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలతో పాలన సాగిస్తున్నారని వివరించారు. ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేయాలని అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి అభివృద్ధి సంక్షేమం దిశగా పనిచేయాలన్నారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా గ్రామాలు అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు నెలల కాలంలో కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు గోకులాలు , పాఠశాలల భవనాలు ప్రహరీలు నిర్మాణం చేపట్టామన్నారు. క్రీడ ప్రాంగణాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని మిగిలిన పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. త్వరలో సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రజలకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. ఎస్వీ రావుకు నివాళి జొన్న తాళి గ్రామ సర్పంచ్ శానంపూడి నాగేంద్రమ్మ భర్త ఎస్వీ రావు పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎస్వీ రావు మృతి కుటుంబానికి తీరనిలోటు అన్నారు. విశ్రాంత భీమా అధికారిగా తెలుగుదేశం పార్టీ నేతగా ప్రజలకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధిలో కీలక భూమిక పోషించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. జనరల్ ఇన్సూరెన్స్ ఎస్డిఎం గా పనిచేసిన ఆయన ప్రజలకు పుత్కర పరిస్థితిలో సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. ఎస్వీ రావు మృతి చాలా బాధాకరం అన్నారు.అగ్ని ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు టిడిపి బీసీ సెల్ నేత కోడూరి శేష బ్రహ్మాచారి టింబర్ డిపో షార్ట్ సర్క్యూట్ పై ఎమ్మెల్యే ఏలూరి బ్రహ్మంతో ఫోన్లో మాట్లాడారు.. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. బ్రహ్మాన్ని ఓదార్చారు.

## దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను

# మెరుగు పరిచేందుకే జీరో పావర్టీ పి-4

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్



**బాపట్ల - నవభూమి :** దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకే జీరో పావర్టీ పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. పేదరికాన్ని రాష్ట్రంలో సమూలంగా నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చెప్పారు. జీరో పావర్టీ పి-4 విధానానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేయనుందన్నారు. ఎన్జీవోలు, ఎన్‌ఆర్‌ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు, వివిధ రంగాలలో నిపుణులను భాగస్వామ్యం చేయడం, వారి నైపుణ్యం, వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి ప్రశ్నపత్రం ద్వారా సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే సర్వేలో పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని ఆయన వివరించారు. ప్రతి ఇంటిని ప్రగతి ప్రగతి పథంలో నడిపించడం, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కొరకు నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

